క్లుప్తంగా

బాలినేనిని కలిసిన రాజీవ్



బాలినేనికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జేసీఎస్ కోఆర్డినేటర్ రాజీవ్

నాగులుప్పలపాడు: జగనన్న సచివాలయాల జిల్లా కో–ఆర్డినేటర్ గా నియమితులైన పాలడుగు రాజీవ్ శుక్రవారం మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించారు. జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్‌గా నియమితులైన తరువాత తొలిసారిగా బాలినేని ని కలిసిన రాజీవ్ తన ఎంపికకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకున్నట్లు తెలిపారు.

నేడు మున్సిపల్ కార్యాలయం నూతన భవనం ప్రారంభం

- హాజరు కానున్న బాలినేని, మంత్రులు మేరుగు, ఆదిమూలపు, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి



చీమకుర్తిలోని మున్సిపల్ కార్యాలయం నూతన భవనం

చీమకుర్తి: చీమకుర్తి మున్సిపల్ కార్యాలయం నూతన భవనాన్ని శనివారం ప్రారంభిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ చీమకుర్తి పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి శుక్రవారం తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, దర్శి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని శేఖరరెడ్డి తెలిపారు. దాదాపు రూ.3 కోట్లతో 80 సెంట్ల స్థలంలో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో మున్సిపల్ కార్యాలయం నూతన భవనాన్ని నిర్మించారు. వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత



నగదును అందిస్తున్న మేకల యల్లయ్య

చీమకుర్తి: చీమకుర్తి మున్సిపాలిటీ 7వ సచివాలయం పరిధిలో డప్పుకొట్టు గంగాధరరావు అనారోగ్యంతో మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులకు స్థానిక కౌన్సిలర్ మేకల సులోచన భర్త యల్లయ్య చేతుల మీదుగా మట్టి ఖర్చుల కోసం వైఎస్సార్ బీమాను అందించారు. ఆపదలో ఉన్న వారికి వైఎస్సార్ బీమా ఆదుకుంటుందని యల్లయ్య భరోసా ఇచ్చారు.

రాజ్యాంగం స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి



కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ఒంగోలు అర్బన్: రాజ్యాంగం స్ఫూర్తికి, జిల్లా అభివృద్ధికి యంత్రాంగం కృషి చేస్తుందని జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. దీనిలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్ శ్రీలత, కలెక్టరేట్ విభాగాల అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

చీమకుర్తి: ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ చీమకుర్తి మండల శాఖ నూతన కార్యకర్గాన్ని శుక్రవారం చీమకుర్తిలో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా పీ.పద్మావతి, ఎన్‌వీ శేషమ్మ, ఆర్థిక కార్యదర్శిగా జీ.మనోరంజని, ఉపాధ్యక్షునిగా ఖాదర్‌బాషా, శేషిరెడ్డి, లక్ష్మీ, రామశర్మను ఎన్నుకున్నట్లుగా ఎన్నికల అధికారిగా పనిచేసిన వేమా శేషు తెలిపారు.

ఫిబ్రవరి 25 26న బౌద్ధ మహా సమ్మేళనం

ఒంగోలు మెట్రో: బుద్ధిస్ట్ సొసైటీ ఇండియా ప్రకాశం జిల్లా బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో ఎన్‌సీపీ హాల్లో ఫిబ్రవరి 25,26న 11వ బౌద్ధ మహా సమ్మేళనం జరగనుంది. దీనికి సంబంధించి కరపత్ర ఆవిష్కరణ శుక్రవారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు హరిబాబు , ఉపాధ్యక్షులు కేకే బోధి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇ. మహేష్ శ్రీనివాసులు, రామాంజనేయులు పాల్గొన్నారు.



ఒంగోలు: జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



గాంధీ, రాజ్యాంగ అంబేద్కర్ చిత్ర పటాలకు నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట, మేయర్ గంగాడ సుజాత, కమిషనర్



కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ మలికా గర్గ్ చేతులతో ఉత్తమ ప్రశంస పత్రం అందుకుంటున్న వెంకటేశ్వర్‌రెడ్డి

రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న మద్దిపాడు సూపర్‌వైజర్ బాలకోటయ్య



హైదరీ క్లబ్లో జెండా ఎగరవేసిన కలెక్టర్



రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో అజిత

చీమకుర్తి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. సంతనూతలపాడులోని ట్రిపుల్ ఐటీ కాలేజీలో డైరెక్టర్ భాస్కర్ పటేల్ జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తోటి విద్యార్థులను ఆకట్టుకున్నాయి. చీమకుర్తిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ స్థాయి డార్జిలింగ్ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారిణిలకు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, హెచ్‌ఎం వీరాస్వామి చేతుల మీదుగా క్రీడా ప్రతిభ సర్టిఫికెట్‌లు అందించారు. సంతనూతలపాడు బస్టాండ్, ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద వాసవీక్లబ్, మహిళాక్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేయటంతో పాటు మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు నివాళులర్పించి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పేర్నమిట్ట శాంతి నగర్ సచివాలయం పరిధిలో ఉత్తమ సేవలందించిన సునీల్, సరస్వతికి స్థానిక కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ ఈశ్వరరావు చేతుల మీదుగా అందించి శుభాకాంక్షలు తెలిపారు. చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లోని పలు జిల్లాపరిషత్ హైస్కూళ్లు, ప్రభుత్వ హైస్కూళ్లు కాలేజీలతో పాటు రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

చీమకుర్తి: ఏపీసీపీడీసీఎల్ చీమకుర్తిలో ఏఈగా పని చేస్తున్న వీ.శ్రీనివాసరావుకు ఉత్తమ అధికారిగా జిల్లా అధికారుల నుంచి ప్రశంసపత్రం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఏపీసీపీడీసీఎల్ డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు చీమకుర్తి, మర్రిచెట్లపాలెంలో ఏఈగా తాను చేసిన సేవలకు గుర్తుగా ప్రశంసపత్రం వచ్చిందని ఏఈ తెలిపారు. చీమకుర్తి మెప్మా కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఏ.చిరంజీవి అందించిన సేవలకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ ప్రశంస పత్రం అందించినట్లు తెలిపారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

మద్దిపాడు: మండలంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐ రమేష్‌కృష్ణ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ, పీహెచ్‌సీలో డాక్టర్లు, జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండాలు ఎగురవేయగా విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు.

ఉత్తమ సూపర్‌వైజర్‌గా బాలకోటయ్య

జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో ఉత్తమ సూపర్‌వైజర్‌గా మద్దిపాడు పీహెచ్‌సీకి చెందిన సూపర్‌వైజర్ బాలకోటయ్య ఎంపిక అయ్యారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఇదే పీహెచ్‌సీ పరిధిలో ఉన్న అన్నంగి గ్రామ ఏఎన్‌ఎం ఉమాదేవి ఉత్తమ ఏఎన్‌ఎంగా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వారి వెంట డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి, వైద్యశాఖ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిరువురికీ ప్రశంస పత్రాలు రావడంపై ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి వారిని అభినందిచారు.

ఒంగోలు సిటీ: ప్రభుత్వ కార్యాలయాల్లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని డీసీసీబీ కార్యాలయంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వై.ఎం.ప్రసాద్ రెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ కోటిరెడ్డి, జీఎం రాఘవయ్య, సిబ్బంది పాల్గొన్నారు. జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో కార్యదర్శి కాసు ఆదిలక్ష్మీ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. విశ్రాంత రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె.రాఘవరావు మిత్రబృందం రాహుల్ సోషల్ వర్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థకు 2 గోడ గడియారాలు, పాఠకుల కోసం 30 టేబుల్ పాయడ్స్, కరణం రాఘవరావు రాసిన కొన్ని పుస్తకాలను బహూకరించారు. సిబ్బంది సంపూర్ణమ్మ, శ్రీనివాసులు, సందీప్, శాంసన్, కృష్ణవేణి, అనిల్‌బాబు, శివకుమారి, మృదుల్ కుమార్, స్మైలీ, గోవిందమ్మ, అజయ్ బాబు, పేరయ్య, ప్రసాద్, ఆంజనేయులు పాల్గొన్నారు. ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అజయ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. డాక్టర్ ఎం.బాలాజీ, డాక్టరు శ్రీహరి రెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంకిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరినాయుడు పాల్గొన్నారు.

కొత్తపట్నం: తహసీల్దార్ కార్యాలయంలో అర్జున్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, పోలీస్ స్టేషన్‌లో బి.సాంబశివరావు, మెరైన్ పోలీస్‌స్టేషన్ సీఐ కట్టా శ్రీనివాసరావు, ఎస్సై వెంకటేశ్వరరావు, ఎస్ఆర్ గ్రూపు ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ములకా రామిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. ముందుగా మహాత్మ గాంధీ, బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటాలకు నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్, స్కాట్ మాస్టర్ శేషారావు పాల్గొన్నారు.



మద్దిపాడు పోలీస్ స్టేషన్ వద్ద పతాకావిష్కరణ



సంతనూతలపాడు ట్రిపుల్ ఐటీలో జాతీయ జెండా



జెండాను ఆవిష్కరిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి

ఒంగోలు సెంట్రల్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివా రెడ్డి జెండా ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, రాయపాటి అజయ్, బసుపల్లి రాజశేఖర్, సీతారామయ్య, సత్యవతి, క్రిష్ణవేణి, రాధా క్రిష్ణమూర్తి, సుధాకర్ యాదవ్, తిరుమల, సంజీవ్‌కుమార్ యాదవ్, ప్రసాదరావు, శ్రీనివాసరావు, శివ, రవికుమార్ పాల్గొన్నారు.

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్ర పటాలకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, ఏసీపీ కేవీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఒంగోలు: స్థానిక ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మాజీ సైనికుల సంక్షేమ సంఘం జాతీయ సమన్వయ కమిటీ చైర్మన్ జగన్‌రెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నెప్పలి నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర ఘనతను గురించి కాలేజీ కరస్పాండెంట్ కొమ్మి నరశింగరావు వివరించారు. సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సీవీ రామకృష్ణారావు, సాంబశివరావులు మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులను ఘనంగా సత్కరించారు. కాలేజీ ప్రిన్సిపాల్ కె.నటరాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఆళ్ల హరిబాబు గౌరవ వందనం చేశారు.

ఒంగోలు మెట్రో : ఒంగోలు హైదరీ క్లబ్‌లో కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ క్లబ్ ఎక్స్ అఫీసియో ప్రెసిడెంట్ ఎ. ఎస్. దినేష్ కుమార్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం హైదరి క్లబ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి షటిల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఎన్. చంద్ర మోహన్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ గుండవరపు రాఘవ, జాయింట్ సెక్రటరీ ఈదుపల్లి గురునాధరావు, జి. వి. ఆంజనేయులు, ఇ. సి. మెంబెర్లు మహమ్మద్ సుల్తాన్ బేగ్, కొణిజేటి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

ఒంగోలు మెట్రో : సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్‌లో జాతీయ జెండాను క్లబ్ అధ్యక్షుడు తాతా శ్రీనివాసులు ఆవిష్కరించారు. 1927లో సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ కార్యదర్శిగా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వ్యవహరించటం ఎంతో గర్వకారణమన్నారు. క్లబ్ కార్యదర్శి మొగలి పువ్వు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పోగుల మురళి, కుర్రా ప్రసాద్ బాబు ,బూచి వనమాలి, ఉన్నవ శేషుబాబు యేసుపోగు ఏసుదాసు, తిరుమల శెట్టి శ్రీరామమూర్తి క్లబ్ మేనేజర్ భవనం శివారెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: ఒంగోలు తహసీల్దార్ పసుపులేటి మురళి, డిప్యూటీ తహసీల్దార్ ఎలక్షన్ డీటీ, ఆర్ఐ, ఏఆర్ఐ, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు హాజరయ్యారు. ఎంపీడీవో పి.అజిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లిఖార్జునరెడ్డి, ఏవో శ్రీనివాసరెడ్డి, ఏఈపీఆర్ శేషగిరి సిబ్బంది పాల్గొన్నారు. పలు పాఠశాలలు, కార్యాలయాల్లో ఆవిష్కరణలు జరిగాయి.

వాడవాడలా గణతంత్ర దినోత్సవం

నాగులుప్పలపాడు: మహనీయుల పోరాటం, త్యాగాల వలనే మనందరం ఈ రోజు ప్రజాస్వామ్య, స్వేచ్ఛాయుతమైన జీవనం సాగిస్తున్నామని నాగులుప్పలపాడు ఎంపీడీవో జయమణి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించారు. వినోదరాయునిపాలెం గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఘట్టమనేని అశోక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఉప్పుగుండూరు పార్కులో ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, కొంజేటి సురేష్, తెలగతోటి శ్యామ్యూల్ జెండా ఆవిష్కరణ చేశారు. వాసవి క్లబ్, షటిల్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఒంగోలు రూరల్: బొద్దులూరివారిపాలెం ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని గ్రామ సర్పంచ్ కవిత శుక్రవారం అందుకున్నారు. ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో ఏవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డి ఉత్తమ ఏవోగా ఎంపికయ్యారు. ఉత్తమ ఎలక్షన్ సూపర్‌వైజర్‌గా కరవది వీఆర్‌వో జగదీష్‌బాబుకు ప్రశంస పత్రాన్ని అందజేశారు.

ఒంగోలు: స్థానిక ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుక ఘనంగా జరిగింది. జాతీయ పతాకాన్ని వీసీ మారెడ్డి అంజిరెడ్డి ఎగురవేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలను మరవకూడదన్నారు. రిజిస్ట్రార్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరెడ్డికు ఉత్తమ ప్రశంస పత్రం

కొత్తపట్నం: మండలంలో మోటుమాల కార్యదర్శిగా పనిచేస్తున్న కాటా వెంకటేశ్వర్‌రెడ్డికు గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఎస్పీ మల్లికా గర్గ్ చేతులతో ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందించారు. జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి మాట్లాడుతూ పలు కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలకు గాను ఉత్తమ ప్రశం పత్రం అందించారన్నారు.



ఒంగోలు మాజీ సైనికులను సత్కరిస్తున్న ఇందిరా కొమ్మి నరశింగరావు తదితరులు



జాతీయ పతాకావిష్కరణలో సీవీయన్ క్లబ్ సభ్యులు



జెండా ఆవిష్కరణ అనంతరం వందనం చేస్తున్న ఎంపీడీవో, అధికారులు



ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన బొద్దులూరివారి పాలెం సర్పంచ్ కవిత



ఉత్తమ పరిపాలనాధికారిగా ఎంపికైన ఎంపీడీవో కార్యలయ ఏవో శ్రీనివాసరెడ్డి



ఉత్తమ ఎలక్షన్ సూపర్‌వైజర్‌గా ఎంపికైన కరవది వీఆర్‌వో జగదీష్‌బాబు



ఏకేయూలో ప్రసంగిస్తున్న వీసీ మారెడ్డి అంజిరెడ్డి



సంతనూతలపాడు బస్టాండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు



కొత్తపట్నం: ఎస్ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న రామిరెడ్డి



ప్రశంసపత్రం అందుకుంటున్న ఏపీసీపీడీసీఎల్ ఏఈ శ్రీనివాసరావు



పేర్నమిట్ట శాంతినగర్ సిబ్బందికి ప్రశంసపత్రాలను అందిస్తున్న కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ



ఒంగోలు: జిల్లా గ్రంథాలయానికి గోడ గడియారాలు అందజేస్తున్న దాతలు



ఒంగోలు: జెండా వందనం చేస్తున్న బీజేపీ అధ్యక్షుడు, నాయకులు



చీమకుర్తిలో క్రీడాకారిణిలకు ప్రతిభ సర్టిఫికెట్‌లను అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి

మాజీ సైనికులకు అండగా ఉంటా



జాతీయ జెండా ఎగురవేస్తున్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ఒంగోలు: మాజీ సైనికులకు, సైనిక కుటుంబాలకు తప్పకుండా అండగా ఉంటానని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జరిగిన ఆర్మీ దివస్ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పాలు ఉంచారు. మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏపీ రాజ్ సైనిక్ బోర్డు డైరెక్టర్ అధికారి వి.వెంకటరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజే ఆర్మీడే కూడా నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఒంగోలులో సైనిక్ భవన్‌కు సంబంధించి జిల్లా యంత్రాంగం నుంచి స్థలం ఖరారు అయితే భవన నిర్మాణానికి రూ. 1.50కోట్లు ఇప్పటికే సిద్ధంగా ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. అదే విధంగా మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు, మెడికల్ ఫెసిలిటీస్‌కి సంబంధించిన పలు అంశాలపై వివరించారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం సమన్వయ కమిటీ జాతీయ చైర్మన్ ఎల్.జగన్‌రెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నెప్పలి నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. సైనిక సంక్షేమ శాఖ అధికారి రజనీకుమారి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆళ్ల వెంకటేశ్వరరావు, గోరంట్ల కోటేశ్వరరావు, హనీఫ్, కమాండర్ బీవీఎస్ రావు, కల్నల్ శ్రీనివాసాచార్యులు, బ్రహ్మయ్య, పి.వెంకటరెడ్డి, గుమ్మడి వెంకట్రావు, తుళ్లూరి వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ సర్వీసెస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళి



జాతీయ జెండా ఎగురవేసిన ఎంఎల్ఏ బాలినేని, ఎంపీ మాగుంట

ఒంగోలు: స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద శుక్రవారం ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిలు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్‌సీపీ నగర కన్వీనర్ కటారి శంకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గంటా రామానాయుడు, అధికార ప్రతినిధి షేక్ సైదా, కార్పొరేటర్లు అంబటి ప్రసాదరావు, డివిజన్ అధ్యక్షుడు జల్లిపల్లి సురేష్, సత్యన్నారాయణరెడ్డి, సీహెచ్ నాగరాజు, పెండ్యాల శ్రీను, అరవింద్, ముత్తు, ఖాదర్‌భాషా, రమేష, వేణు, పూర్ణ, వాసు, రావూరి బుజ్జి పాల్గొన్నారు.